'అశ్రుతర్పణం'

ప్రాణాకాలం. విశ్రాంతిలేకుండా పని. బయటకు పోవడానికి బుద్ధి పుట్టదు. పోకుంటే విధిలేదు. వర్షాకాలానికి ఊళ్ళువాగు రోడ్డులన్నీ బురదలతో నిండి కుళ్ళుతో, దుర్గంధంతో నరకాన్ని స్ఫురింపజేస్తుంటాయి. ఈ దారులంట నడవడం పాపఫలితమో అనిపిస్తుంది. మార్కెట్టు మహాదారుణం. జీవితాంతంలో ప్రతీపాపికి గమ్యస్థానం దుర్భర కంపకి పూరితమయినది. ప్రతీరోజూ ఈ వర్షాలలో మార్కెట్టుకు వెళ్లడం జీవించిన ప్రతీవాడికి ప్రాపిస్తుంది. అయినా తప్పదు. కాస్త వీలు చిక్కినప్పుడే వెళ్ళి కావలసిన కూరాగాకా కొనుక్కొనిరావాలి. ఇదే ఉద్దేశంతో బహుశా ఎంతోమంది మార్కెట్టుకి వెళ్తుంటారు. వారి ఉద్దేశంలో బహుశా వారికన్న పాపులు ఇంకెవ్వరూ ఉండరని. కాని ఉంటారు. మార్కెట్టులో కూరలు పెట్టుకునే గట్టుమీద పడివున్న కుర్రవాణ్ణి ఎవరూ గమనించినట్టులేదు. ఎడతెరపి లేని వానలవల్ల చల్లనైన కిటికిరాళ్ళపై నిశ్చింతగా నిద్రపోతున్నాడు. ఇంతమంది హడావుడిగా ఎవరి పనిమీద వారు పోతూంటే ఈ కుర్రవానికి ఈ నిద్ర - ఎవ్వరికీ కుర్రవానిసంగతే పట్టిస్తుంటుంటే. కాస్త దగ్గరగాపోయి చూస్తే - అన్ని బాధలనుంచి విముక్తిపొందించే శాశ్వత శాంతిని ప్రసాదించే అంతిమ నిద్ర. బక్కచిక్కి బాలునివలె ఉన్నాడుకాని, ఈ క్షుద్రశరీరం నిసిసి పడిహోను వస్త్రపురుగుల అలజడినయినా ఎదిర్చివుంటుంది.

ఇక అటువంటి ప్రమాదమేమీలేదు. వాడి జీవితంలో బహుశా ఇదొక్కటే సుఖనిద్ర అయివుంటుంది. ఆ జీవికి ఇంక ఏబాధాసూకిదు. కాని ఈ దుస్థితి ఎంతటి జాలి కలిగిస్తూంటుందో! మానవుని మరణానికి ఏ ఒక్కరూకూడా సంతాపం అగుబర్చినట్టే కనబడదు. చావు ఎంతటి సహజమయినది అయినా ప్రతీచావు ఒక శోకమేకదా! దారిలో చచ్చిపడివున్న ఏ పిల్లకూన అయినా, కుక్కపిల్ల అయినా చూచి కన్నీరు కార్చుతారు. ఈ మానవులు మళ్ళీ! ఆకలిమంటలకు మాడిమాడి చావుకోగాలకు బిక్కిచిపోయి శల్యమైన ఈ కుర్రవాని శరీరం వణికించే చలి బాధకు తట్టుకోలేక కరుడు గట్టుకొని పోయేముందు ఏ మహానుభావుడో దయతలచి కాస్త శక్తిని ఇస్తుందని ఆందిచ్చిన అమృతం గాబోలు 'టీ' నీళ్ళు రెండుచుక్కలు దగ్గరే పడివున్న గాజుగ్లాసులో కనిపిస్తున్నాయి. ఇచ్చిన మహానుభావుడు గ్లాసుని తిరిగి తీసుకొని పోవడానికి రాలేదు. బహుశా తను ఆశించిన ఫలితానికి వ్యతిరేకంగా జరిగిందని కాబోలు! లేక ఆ కుర్రవాని చావుకి తన నెక్కడ బాధ్యుణ్ణి చేస్తారేమో అని భయపడి ఉండాలి. తిరగబడిన గ్లాసు, ఒరిగిపడిన జీవికి సాంకేతికంగా ఉన్నది.

ఒక్కరయినా ఈ క్షుద్రజీవి చావుకి చింతించినవారు లేరు. కనిపించకుండా ఎంత దూరాన్న కన్నీరు కార్చేవారుండవచ్చు. వారికి ఈ వర్తమానం అందకపోవచ్చు. వారు ఎవరో తెలియక ఎవరూ చెప్పకపోవచ్చు. కానీ కడసారి బాధతో "అమ్మా!" అని ఆ కుర్రవాడు విడిచిన అంతిమ నిశ్వాసం ఆ కన్నతల్లి గర్భగోళానికి సోకి మంటల్ని పుట్టించకపోదు. ఆమె హృదయంలో అగ్నిపర్వతాలు బ్రద్దలు కాకపోవు. ఆమె కంటనీరు నిర్ఘాతమయి ప్రవహించకపోదు.

దారిద్ర్యానికి దాసులై కన్న బిడ్డల్ని చేజేతులా వదులుకొన్నా తమ ఆకలన్నీ అటువైపే తడుచూపులన్నీ అటువైపే పెట్టుకొని ఎప్పుడయినా, ఏ వేళనయినా కన్న కొడుకు తన దగ్గరకు తిరిగి వస్తాడనీ, తనకంట బడతాడనీ అని ఆశించే ఆతల్లికి ఈ బంధవిముక్తి బాధించకపోదు. కాని ఒక్క నిబ్బరుపుగాలి రైయినా సోకని, ఒక్క కన్నీటి బొట్టు నయినా కదిలించని ఈ క్షుద్ర మరణాన్ని పొందేముందు ఈ జీవి ఎంతటి వ్యథను పొంది వుంటుందో కదా!

మానవ సభ్యత, మానవ నాగరికత దినదినానికి అభివృద్ధిచెందే ఈదేశంలో పంచవర్ష ప్రణాళికలతో ప్రాజెక్టులు, పరిశ్రమలు నిర్మాణంతో సుఖవానికి సోపానములు వేస్తుంటూ జీవితాలను స్వర్గతుల్యంగా చేసుకోవాలని ప్రయత్నించే ఈ కాలంలో తిండికిలేక దిక్కులేక చూచేవారులేక విచారించేవారులేక జంతువులకన్నా హీనంగా మానవులు మరణించడం జరుగుతూంది. ఈ సభ్యలోకం తమ ధర్మాన్ని కూడ విస్మరిస్తూంది. బ్రతికుండగా దోసెడు ధర్మం చెయ్యడానికి చెయ్యిరాదు. చచ్చిన తర్వాతనయినా బాధ్యతే కనీసం ఒక జీవి యందు అయినా వదిలించుకోవచ్చునే ఉద్దేశంతోనయినా ఎవరూ ముందుకు రారు. ముఖాలు చాటుపెట్టుకుని ఎవరంతటవారే జారిపోతారు. ఎవరిపనులు వారివి మరి. అనవసర విషయాలు నెత్తినివేసుకొని ఆలస్యంచేస్తే ఇంటిదగ్గర సంజాయిషీ చెప్పుకోవాలి. ఎందుకొచ్చినబాధ. ఎవరెలాగుచస్తే మనకేం? ఎవరికర్మ వారు అనుభవిస్తారు. ఎవరికి ఎవరు బాధ్యులు? ఇదీ మనకు లభించిన వేదాంతం. దాని కింద హాయిగా తల దాచుకోవచ్చు. దాని అంతిటితో మన బాధ్యత వదిలిపోయింది అనుకోవడం ఎంత అవివేకం. ఎన్నో మార్పులు జరిగాయి. ఎన్నో నష్టాలు కలిగాయి. నా యనుకు లు అంతరించారు. కవులు గతించారు. వారిని గురించి జాతి అంతా సంతాపాన్ని ప్రకటించింది. కాని మూగల మార్కెట్టులో ఊరు పేరు లేని కుర్రవాని మరణం నన్ను కదిలించింది. వానికి ఇదే నా అశ్రుతర్పణం.

-భమిడిపాటి వెంకటరమణ

శిశు పోషణ

"డాక్టర్"

సామాన్యముగ స్త్రీ ప్రసవించునప్పటికి 280 దినములు పట్టును. ఇప్పుడు ప్రస్తుత స్త్రీ పురుషులందరికి తెలిసిన విషయమే. ఇక శిశువుపుట్టిన తదనంతరము మాత దీనికొనవలసిన కొన్ని క్రమశిక్షణ యిత్యాదులను గురించి వివరించుచుంటిని.

ప్రసవించిన తదనంతరము శిశువునకు కొంతకాలమువరకు తలలోని యెముకలు కలసికొనవు. ఇవి నాలుగు కలసికొనుటకు 9 మాసములు పట్టును. కొంతమంది శిశువులకు 1½ సంవత్సరములు వచ్చేవరకుకూడను కలసికొనవు. ఇట్లు నాలవ్యముగ జరుగుటకు హేతువు బిడ్డకు సరియైన యెముకపుష్టి లేదనియే గ్రాహ్యం బగును. అట్టితరి తెలిసికొని యద్దానికి గావలసిన వైటమిన్ "డి" గల్గిన బలవర్ధకౌషధము లిచ్చిన కాలాతీతముగాకుండగనే వెంటనే నాలుగు యెముకలు గలసికొనును. ప్రసవించిన తదనంతరముగాక గర్భము దాల్చినపుడే రవ మాసములో నప్పుడప్పుడు మాతకు వైటమిన్ "డి" గల్గిన యౌషధము లిచ్చుటవలన గూడ ప్రసవనంతర ఆరోగ్యమునకు ముక్తికి దారితీయును. కొంతమంది తల్లులు యిట్లు కలసికొనలేనందుకు చాలవిచారింతురు. ఇద్దానికి హేతువు యిదియేనని దృఢపరచుకొనవలెను. అదియుగాక సూర్యకిరణములో అల్ట్రా వైలెట్ రేస్ ద్వారా "వైటమిన్ డి" తయారుచేసి కొనగలశక్తి మానవుల్లో నున్నది. ఇటువంటి కిరణపుంజము ద్వారాకూడను శిశువు "వైటమిన్ డి" తయారు చేసుకొనగలదు. అందువలనే కనీసము నొకమాదిరి కిరణపుంజములో విహరించునట్లు శిశువునకు దారిచూపవలయును. అధ్రాత్తుబిడ్డ నెత్తుకుని తల్లి వెలుతురులో నాడించుచునుండవలయును. కొంతమంది తల్లులు ఉచ్చితశాయలను చిదిపి, ఆముదములో కలిపి నోదలందుం బెట్టుచుందురు. యెముకలు కలిసికొనుననెడి భ్రాంతిచేత; కాని యదట్లు జరుగదు. అది పట్టి భ్రమయే కాని వేరొండు గాదు.

ఇక స్నానమును గురించి తెలిసికొందము. పసిబిడ్డ స్నానములో దర్లి బహుజాగ్రత్త చూపవలయును. లేదా బహు ప్రమాదములు సంభవించ వచ్చును. ఏలయన నొక పర్యాయము నీరము నాసికారంధ్రములు ద్వారా ప్రవేశించి పరమావధి గొల్పి, శిశువు త్రిప్పుకొన లేక ఇక్కట్లకు లోనవచ్చును. తత్కారణం బుచే బిడ్డలను శాశ్వతిదం బరుండబెట్టుకుని మొగముపైపున వస్త్రముంచి గోరువెచ్చని నీరుతో స్నానమాచరింపం జూపవలయును. జనన మొందినప్పుడు కొంతమంది మంత్రసానులు వెచ్చటి నీటితో స్నానము చేయించుచు మొగము మీద నక్కువగ నీటితో కొట్టుచుందురు. ఇది చాల తప్పు. అట్లు చేయుక తడిగుడ్డతో శరీరమంతయును గట్టిగ తుడిచిన చాలును. అట్లు రెండు మూడు దినములు శుభ్రపరచేసి తదనంతరము, మన్నిపిండితో స్నానము చేయించవలయును. కొంతమంది సబ్బుతో స్నానము చేయించుచున్నారు.

గోరువెచ్చని నీటిలో కనీసము పదునైదు నిముషములైనను స్నానము చేయించవలయును బిడ్డకు. కాని, భోజనానంతర మెన్నడు స్నానం చేయించరాదు. భోజనానంతరము స్నానము చేయించినచో పెద్ద ప్రేగులు నియమిత పనిని చేయక, నుందనుగ బనిని చేయును. అదియుగాక నిద్రరానున్న సమయమది బిడ్డలకు. "స్నానం, భోజనం"గాని భోజనానంతరమున్నానము చేయించరాదు. ఇట్లు చేయించిన వారిలో నాయనుభవములో చూడగా, ప్రస్తుతము కొందరు భోజనమైన వెంటనే శంకగల్గి మల విసర్జనకు బోవువారని నాయభిమతము.

స్నానమైన తరువాత పొలనిచ్చి నూనెలలో బరుండబెట్టి నూపుచుండవలయును. ఊనెల యిరుకుగ నున్న దైనచో వెంటనే పిల్ల యేడ్చును. అట్టినూత్నజ్ఞానముకూడను గ్రహించవలసిన బాధ్యత తల్లిమీదనే ఆధారబడియున్నది. కొంతమంది అశ్రీరనివాసులు దమతమ కిశోరములను చెట్ల నొమ్మలకు గట్టి వ్రేలాడింపబడిన గుడ్డ నూయెలలో వేసి నూగించుచుందురు. కాని, విశ్వదృష్టితో జూసిన యది తప్పులలో కెన్నదగిన గొప్ప తప్పే. అయినా యేమి చేయగలము?... ఊయెల నూపుతకి గొంత మంది బిల్లగాండ్రు నేకుకుగ నేడ్చుచుందురు. అది యేదియో, మనస్తత్వ రూపేణగా తెలుసుకుని తల్లి నూపుట మాని పేయ తలయును. అదిగాక యేడ్చినగొలది నూపిన గుక్కబట్టి క్లిష్ట సమస్యకు దీసికొన రావచ్చును. లేదా, రాను రాను ఊయెలయన్న భయపడి దానిలో నూగుట కిష్టపడక బోవచ్చును. అందుచేతనే కొంతమంది పిల్లలు యెత్తుకొన్నచో, నూసుకొందురు. ఊయెలలో వేసిన, యేడ్చుచుందురు. ఇది దీనికి తార్కాణము. ఇట్టి భయమే తెనుకొంట వచ్చుచు పెద్దవాడగునప్పటికిగూడను తగ్గదు. ఇది తల్లి స్వీయ భయమే.

ఇక స్తన్యమును గురించి తెలిసికుందము. పిల్లలకిచ్చు స్తన్యము తల్లిదే యైన బాగుండును. కాని కొందరు విదేశీయ వనితలవలె తమ పాలను బిడ్డలకివ్వకుండా కృత్రిమ పాలనిచ్చి వారి జీవితము మీద ఘాతుచేయుచున్నారు. కృత్రిమ పాలను స్వీకరించిన పిల్లలు చిరకు వ్యాధిచే బాధపడుచున్నవారిని నే నెంతమందినో గనుంటిని. కొంతమంది తుగవాంగ్రుడమతమ బిల్లలకు భార్యపాలనిస్పించకుండిరి. అట్లు యుండుటకు హేతువేమని కొందలిని, ప్రశ్నించగా తల్లి యారోగ్యము చెడును యని సమాధానము చెప్పుచుండిరి. అటువంటి వారికి సమాధానము యిదే, "మీరు పిల్లల వారోగ్య జీవితమును చూడనిచో, మీరు రోజు సంపాదించే సంపాదన దేనికి? జీవిత భీమా చేయుట దేనికి? మీ తల్లిదండ్రులు మీ జీవితమును సరిచేసుకొనుటకు సంపాదించినారు. అవ్విధముగనే మీరు మీ పిల్లల జీవితమును సరిచేయించుటకు సంపాదించుచున్నారు కాదా? అటులైన ఇటువంటి కృత్రిమపు పాలతో పిల్లలను పెంచి పెద్దవారిని చేయుదామను కొంటిరా? అది మీ భ్రమకాని ఆరోగ్యమునకు మార్గము కాదు సుమా?"

పిల్ల పుట్టిన వెంటనే తల్లినుండి పాలు రెండురోజులు మూడురోజులు వరకురావు. అట్టితరి, యేయమ్మ పంచలో జని, యా పెస్తన్యమును తెచ్చి యిచ్చుచుండిరి. ఇట్లు యిచ్చుటలో చాల యరిష్టములున్నవి. అవి యేవనగా, ఒకవేళ యా మెకు సుఖసంబంధమగు వ్యాధులుండవచ్చు. నట్టిని యీ బాలికకు కూడను ప్రవేశించవచ్చు. కాబట్టియట్టిక్రియలను చేయించవచ్చును. ఒక వేళ తల్లికి క్షయ వ్యాధితో బాధపడుచున్న దైనచో దాచ్చి కనినయట్టి బిడ్డలకు పోతపాలే శ్రేయస్కరము. ఏడ్చినప్పుడల్లా పాలు యివ్వకూడదు. అట్లు ఇచ్చిన యటీత్తి రోగమువచ్చును. ఎందుకు యేడ్చుచున్నారో గ్రహించగలశక్తి తల్లి మీద నే యాధారపడి యున్నది. ఏడ్చుట వలనకూడా కొంతమంచిదే: అందువలన యూపిరి తుత్తులకు శక్తి వచ్చును.

బిడ్డ ప్రక్కలో తల్లి యేనాడు పరుండ గూడదు. కొంతమంది. భూత, భేతాళ, పిశాచాలు బిడ్డను నొంటిరిగ బరుండిన బట్టికొని యేడ్పించునని దురభిప్రాయ భక్తులై పిల్లల ప్రక్కలోబరుండి కదలమెదలనీక యుంచుదురు. అట్టిసమయములో దనకుంగల శరీర పరిశ్రమ దగ్గినానాటికి బెంపులేక గృశించుచుందును. కొంతమందికి లేక లేక పిల్లలు బుట్టుటవలన, సంతాన ప్రేమచే, సదా నెత్తుకొని పిల్లలను క్రిందికి దింపకుండ, తల్లి తరువాత తండ్రి, అటు తరువాత ముసలి పాంద్రు, నటు తరువాత నౌకర్లు యెత్తుకుని యుండుటచే బిడ్డకు సరియైన వ్యాయామములేక పెరుగుదల లేక బలహీనుడై యుర్విమోద సంచరించుచున్నాడు. ఎక్కువ యాళలేని వారి పిల్లలు యెప్పుడు యేదో నొక శరీర వ్యాయామము చేయుచున్నారు. అనగా క్రిందికి దించినాడించుటలోనో లేక, వారిముందర కొన్ని వస్తువులు వేసినవి నటు, నిటు తీసికొని రమ్మనుటలోనే కొంతవరకు వ్యాయామము చేయుచున్నారు. పిల్లల ముందర కొంచెము దూరములో రంగువస్తువులు వేసిన, వారు దీయుచూ బోయి వాటిని సంపాదించుటానికి ప్రయత్నించుచుందురు. అట్లు జేయుచు పోయెడి పద్ధతి వారి పరిశ్రమకు చాల నుంచిది. అప్పుడు కరములకు, కాళ్ళకు వ్యాయామము అగును. మొలలో మువ్వలు గట్టుటవలన గూడ వారి వ్యాయామమునకు మంచిది. మువ్వలు ప్రోగుచుండిన కొలది చక్క చక్క నడతురు. ప్రోతయునన వారి కెంతయో యిష్టము. శైశవ దశలో ప్రోత, రంగువారికి కావలసిన పరికరములు. ఇప్పటి పిల్లలకు మొలత్రాడు గూడను గట్టనివారనేకులున్నారు. మనస్తత్వములో మగ, పిల్లలకు, ఆడపిల్లలకు భేదమున్నది. మగవారికిధ్వనియున్న ఇచ్చు. ఆడువారికి రంగుయున్న యిచ్చు. ప్రోతలన్న యిష్టము కాబట్టే పిల్లలముందుకు మనము వెళ్ళి చప్పట్లు కొట్టినచో, మనముందుకు వచ్చుటకు యత్నించుదురు. రంగులన్న యిష్టము కాబట్టే పిల్లలముందు రంగులగల గిలక యిత్యాది యాటవస్తువులు వేసిన వచ్చుటకు యత్నించుచుందురు.

స్త్రీ ప్రసవించిన వెంటనే, పిల్లకు బొడ్డు కోయించుటలో తీసికొనవలసిన జాగ్రతలు నశేషమున్నవి ప్రప్రథమగ నాభిత్రాడు కోయించునపుడు. చక్కటి కత్తెరతో కోయించవలయును అది త్రుప్పుపట్టియుండగూడదు. అట్లు యుండిన బిడ్డకు చాల ప్రమాదము సంభవించును. అటువైన అది మానుటకు సిఫ్రాల్ వగైరా పొడుమును చల్లి మాన్పించవలయును. కొంతమంది తల్లులు కనిన బిడ్డలకు 6 వ్రేళ్లుండును. లేదా ఒక వ్రేలికి వేరొండు వ్రేలు కలిసికొని పంగల కొమ్మలవలె నుండును. కొంతమంది బిడ్డలకు పై పెదవి మొఱ్ఱుపోయి యుండును. ఇద్దానినిజూచి అమ్మలక్కలు గ్రహణముం బట్టిన దినమున తల్లి తిరిగినదనియు, మాట్లాడినదనియు జెప్పుచుందురు. ఇట్లుచెప్పుటవలన నేకదా నవేక గర్భిణీ స్త్రీలు గ్రహణముంబట్టిన దినము అరుగాడక, మాట్లాడక నూరకుందురు. అట్లుండుటచేత అవయవస్ఫోటనము క్రమపద్ధతితో నుండునట. లేదా పెదవులు మొఱ్ఱిపోవుట పిల్లలకు...ఇది వారి మూఢనమ్మిక. కాని యదట్లు జరుగదు. పిల్లలకట్లు జరుగుటకు హేతువు తల్లిదండ్రుల నుండి వ్యాపించు వ్యాధులని తెలిసికోవలయును.

పిల్లలకు ధరించు దుస్తులు తేలికగ నుండవలయును. చాలవఱకు వదులుగ నుండునవే శ్రేయస్కరము. గట్టిగ నుండినవి ధరింపజేసిన శరీరము పెరుగదు. కొంతమంది పిల్లలు చిన్నప్పటి నుండియే గుడ్డ నోటిలో పెట్టుకుని చీకుచుందురు. ఇది చాల హేతుమైన పని. ఇది యెప్పుడు తల్లి మాచునో, వెంటనే తగిన జాగ్రత్త తీసికొనవలయును. ఆ యలవాటు తప్పించవచ్చును. పసిపిల్లలకు నప్పుడప్పుడు కొంచెము తేనెను నాకించుచుండిన సలుకులుత్పిత్తులలోనే వచ్చుటకు ప్రయత్నించును.

భద్రాచలంగ్రామోద్యోగుల ప్రత్యక్షచర్య

ప్రభుత్వం జోక్యంచేసుకొని వెంటనే పరిష్కరించడం అవసరం

తూర్పుగోదావరి జిల్లాలోని భద్రాచలం తాలూకాలో గ్రామోద్యోగుల పరిస్థితి మిక్కిలి విచారకరంగా ఉన్నది. భద్రాచలం, సూరూరు తాలూకాలలోగడ మధ్యపరగణాలలో (ప్రస్తుతపు మధ్యప్రదేశ్‌లో) చేరి ఉండేవి. తరువాత యీ రెండు తాలూకాలను అవిభక్తపు మద్రాసు రాష్ట్రంలో చేర్చివుంచారు. గానిసూరూరుతాలూకాలలో నేటికీ గ్రామోద్యోగ వ్యవస్థ, పి. పి. రివిన్యూ అత్యప్రకారమే నిర్వహించబడుతున్నది. భద్రాచలంతాలూకాలో మాత్రం మద్రాసు రైత్వారీ గ్రామములకు సంబంధించినచట్టం గవర్నమెంటుగ్రామములకు వర్తించుచున్నదిగాని, "మద్రాసు ఎస్టేటు గ్రామములకు సంబంధించినచట్టము" మాత్రము యీ తాలూకాకు వర్తించుటలేదు.

భద్రాచలం తాలూకాలో సుమారు 850 గ్రామములున్నాయి. ఈ 850 గ్రామములూ 22 రేంజీలుగా ప్రభుత్వం విభాగించింది. ఇందులో 5 గవర్నమెంటురేంజీలు, 17 ఎస్టేటు గ్రామములతో గూడిన రేంజీలు ఉన్నాయి. ఒక్కొక్క రేంజీలో 40 గ్రామములవరకు కూడా చేరియుండి, సుమారు 40 చదరపు మైళ్ళ వైశాల్యం ఉన్నాయి. ఒక్కొక్క రేంజీకి ఒక్కొక్క కరణం మాత్రమే ఉన్నారు. తన రేంజీలోని యావత్తు గ్రామాల పనీ యీ కరణము పూర్తి చేయవలసి యున్నది. ఇక్కడి కరణాలను బహుస్వల్పము. ఇందులో తలార్లకు సంవత్సరానికి జీతం రు 2 లు మొదలు రు 5 లు వరకు గలదు. మిరెల్సు కండిషన్ల ప్రకారం గ్రామ నౌకర్లకు రైతులు అరక ఒక్కింటికి ఆరుశేర్ల గింజలు చొప్పున కొలిచే అలవాటు గలదు. కాని యీ భద్రాచలం తాలూకాలో ఎస్టేటు గ్రామములను ప్రభుత్వంవారు స్వాధీనపరచుకొన్న పట్టినుంచీ రైతులు యీ గింజలు గ్రామ నౌకర్ల కిచ్చుట మానివేశారు. పరిస్థితి అయోమయంగా నున్నది. పెట్టినాకిరీ తప్పుటలేదు. ప్రభుత్వం వారు జారీచేసే కొన్ని జి. ఓ.లు యీ భద్రాచలం, సూరూరుతాలూకాలకు వర్తించుచూ, మరికొన్ని వర్తించకుండా చేయబడుచున్నవి ప్రభుత్వంవారికి ఉపయోగపడుచూ గ్రామోద్యోగులనుండి పని గుంజుకొనే జి. ఓ.లు వీరికి వర్తింపజేయబడుతున్నాయి. ఇతర తాలూకాలలో జీతబత్తెములను పెంచే జి ఓ.లు మాత్రం యీ భద్రాచలం, సూరూరు తాలూకాలకు వర్తించవు. స్వాధీనపర్చుకొన్న ఎస్టేటు గ్రామములలో గూడా గవర్నమెంటు గ్రామములకు సంబంధించిన అన్ని పనులూ చేయించుచున్నారు. గాని, యీ పనికి యితర తాలూకాలలోని గ్రామోద్యోగులకిచ్చే జీతములను మాత్రం యీ భద్రాచలం తాలూకా గ్రామోద్యోగులకు యిచ్చుటలేదు.

పని భారం

గత 10, 15 సంవత్సరములలోనూ యితరరోట్లవలెనే యీ రెండు తాలూకాలలోనూకూడా పనిభారం చాలా పెరిగిపోయింది. ఇతర తాలూకాలలో చేయబడిన జీతబత్తెముల పెంపురలమాత్రం యీ రెండు తాలూకాలకు వర్తించడం లేదు. శ్రీ అనంతరామన్ కమిటీవారు యీ భద్రాచలం, సూరూరు తాలూకాల సరుయలను సంతృప్తికరంగా పరిష్కరించవలరని అక్కడి గ్రామోద్యోగులు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. గాని, వారి ఆశ ఫలించలేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులో తమ చిక్కులను అనేక పర్యాయములు, అనేక విధములుగా వారుప్రభుత్వదృష్టికి తెచ్చిఉన్నారు. కాని ప్రయోజనం కన్పించుటలేదు. ఇట్టి పరిస్థితులలో వారు యెంతకాలం ఓర్పుతో పని చేయగలరు? స్వతంత్ర భారతావనిలోగూడా చెట్టిచాకిరీ నిరాఘాటంగా కొనసాగవలసినదేనా? రకరకాలుగా ఉన్న ఈ గ్రామోద్యోగ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంస్కరించి, సమన్వయపరచి, తెలంగాణా, ఆంధ్ర, భద్రాచలం, సూరూరు తాలూకాలలో ఒకేవిధమైన గ్రామోద్యోగ వ్యవస్థను నెలకొల్పవలసిన అవసరం లేదా?

సర్వవిధములా నిస్పృహ జెందిన భద్రాచలం తాలూకా గ్రామోద్యోగులు గత మూడు మాసముల నుండీ తమ కోర్కెలను ప్రభుత్వానికి తెలియపర్చుతూనే ఉన్నారు. గాని ప్రభుత్వంవారు యీ సమస్యను న్యాయ సమ్మతంగా పరిష్కరించుటకు యెట్టి చర్యనూ కైకొనియుండలేదు. అందుచే తాలూకా గ్రామోద్యోగులు మే 1వ తేదీ నుండి తమ కోర్కెల కోసం ప్రత్యక్ష చర్య ప్రారంభించారు.

ఇప్పటికైనా ప్రభుత్వంవారు, వీరి పరిస్థితి పరిశీలించి భద్రాచలం, సూరూరు తాలూకాలలోని గ్రామోద్యోగ వ్యవస్థ విషయంలో ప్రభుత్వ విధానాన్ని, వైఖరిని స్పష్టీకరిస్తూ సమస్యా పరిష్కారానికి ఒక గడువును గూడా నిర్ణయిస్తూ తగు ప్రకటన జేసి, చిక్కులను తొలగించడం అవసరం.

శ్రీ సారంగు వరహాలరావు

(తూర్పు గోదావరిజిల్లా గ్రామోద్యోగుల సంఘ ప్రచార కార్యదర్శి)

పట్వారీ లంటాయి. గ్రామ మునసబులను పలేళ్ళంటాయి. పలే ళ్ళు మాత్రం గ్రామానికి ఒకరు చొప్పున నియమించబడి యున్నారు. గ్రామ నౌకర్ల విషయంలో మాత్రం గ్రామములనుబట్టి వారిసంఖ్య నిర్ణయించబడి యున్నది. అసలు గ్రామ నౌకర్లేలేని గ్రామము లెన్నో ఉన్నాయి.

గవర్నమెంటు రేంజీలలోని 5 గురు పట్వారీలకు యితర ప్రాంతముల కరణముతోబాటు లోగడ రు 3/-లు జీతము, రు 5/-లు కరువు భత్యము అదనముగా ఇవ్వబడినాయి. గాని, యీ మధ్యను శ్రీ అనంతరామన్ కమిటీవారు కరణాలకు హెచ్చుజేసిన రు 5/-ల నిష్పాక్షాన్ యీ 5గురు పట్వారీలకూ వర్తించుటలేదు. ఇందులకు కారణ మేమిటో కూడా తెలియదు. ఈ అయిదుగురు పట్వారీలకూ ప్రస్తుతంలో రు23/-లు మాత్రమే జీతం ముడుతున్నది.

పట్వారీల జీతాలు

గాని, ఎస్టేటు గ్రామములకెందిన మిగిలిన 17 గురు పట్వారీలలోనూ, ఒక్క భద్రాచలం రేంజీ పట్వారీ తప్ప, మిగిలిన 16 గురు పట్వారీలకూ సంతత్సరానికి తరతమ భేదాలతో జీతములు యితర తాలూకాలలోని కరణముల జీతములకన్న చాలా తక్కువగా నిర్ణయింపబడిఉన్నాయి. సుమారు 350 మంది పట్వేళ్ళలోనూ సంవత్సరానికి రు 0-3-0 లు మొదలుకొని రు 36-8-0 లు వరకూ తరతమ భేదములతో జీతములు పుచ్చుకొనేవారు. 80 మందికిలోపుగావుంటారు. మిగిలిన పట్వేళ్ళు కేవలమూ వెట్టిచాకిరీ చేస్తున్నారు. వీరికి యేవిధమైన జీతబత్తెములు లేవు. గాని ప్రభుత్వపు పనిమాత్రము తప్పుట లేదు.

గ్రామ నౌకర్ల పరిస్థితి

ఇట్లే గ్రామనౌకర్లలో గూడా జీతములు పుచ్చుకొనేవారి సంఖ్య బహుస్వల్పము. ఇందులో తలార్లకు సంవత్సరానికి జీతం రు 2 లు మొదలు రు 5 లు వరకు గలదు. మిరెల్సు కండిషన్ల ప్రకారం గ్రామ నౌకర్లకు రైతులు అరక ఒక్కింటికి ఆరుశేర్ల గింజలు చొప్పున కొలిచే అలవాటు గలదు. కాని యీ భద్రాచలం తాలూకాలో ఎస్టేటు గ్రామములను ప్రభుత్వంవారు స్వాధీనపర్చుకొన్న పట్టినుంచీ రైతులు యీ గింజలు గ్రామ నౌకర్ల కిచ్చుట మానివేశారు. పరిస్థితి అయోమయంగా నున్నది. పెట్టినాకిరీ తప్పుటలేదు. ప్రభుత్వం వారు జారీచేసే కొన్ని జి. ఓ.లు యీ భద్రాచలం, సూరూరుతాలూకాలకు వర్తించుచూ, మరికొన్ని వర్తించకుండా చేయబడుచున్నవి ప్రభుత్వంవారికి ఉపయోగపడుచూ గ్రామోద్యోగులనుండి పని గుంజుకొనే జి. ఓ.లు వీరికి వర్తింపజేయబడుతున్నాయి. ఇతర తాలూకాలలో జీతబత్తెములను పెంచే జి ఓ.లు మాత్రం యీ భద్రాచలం, సూరూరు తాలూకాలకు వర్తించవు. స్వాధీనపర్చుకొన్న ఎస్టేటు గ్రామములలో గూడా గవర్నమెంటు గ్రామములకు సంబంధించిన అన్ని పనులూ చేయించుచున్నారు. గాని, యీ పనికి యితర తాలూకాలలోని గ్రామోద్యోగులకిచ్చే జీతములను మాత్రం యీ భద్రాచలం తాలూకా గ్రామోద్యోగులకు యిచ్చుటలేదు.

పని భారం

గత 10, 15 సంవత్సరములలోనూ యితరరోట్లవలెనే యీ రెండు తాలూకాలలోనూకూడా పనిభారం చాలా పెరిగిపోయింది. ఇతర తాలూకాలలో చేయబడిన జీతబత్తెముల పెంపురలమాత్రం యీ రెండు తాలూకాలకు వర్తించడం లేదు. శ్రీ అనంతరామన్ కమిటీవారు యీ భద్రాచలం, సూరూరు తాలూకాల సరుయలను సంతృప్తికరంగా పరిష్కరించవలరని అక్కడి గ్రామోద్యోగులు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. గాని, వారి ఆశ ఫలించలేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులో తమ చిక్కులను అనేక పర్యాయములు, అనేక విధములుగా వారుప్రభుత్వదృష్టికి తెచ్చిఉన్నారు. కాని ప్రయోజనం కన్పించుటలేదు. ఇట్టి పరిస్థితులలో వారు యెంతకాలం ఓర్పుతో పని చేయగలరు? స్వతంత్ర భారతావనిలోగూడా చెట్టిచాకిరీ నిరాఘాటంగా కొనసాగవలసినదేనా? రకరకాలుగా ఉన్న ఈ గ్రామోద్యోగ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంస్కరించి, సమన్వయపరచి, తెలంగాణా, ఆంధ్ర, భద్రాచలం, సూరూరు తాలూకాలలో ఒకేవిధమైన గ్రామోద్యోగ వ్యవస్థను నెలకొల్పవలసిన అవసరం లేదా?

సర్వవిధములా నిస్పృహ జెందిన భద్రాచలం తాలూకా గ్రామోద్యోగులు గత మూడు మాసముల నుండీ తమ కోర్కెలను ప్రభుత్వానికి తెలియపర్చుతూనే ఉన్నారు. గాని ప్రభుత్వంవారు యీ సమస్యను న్యాయ సమ్మతంగా పరిష్కరించుటకు యెట్టి చర్యనూ కైకొనియుండలేదు. అందుచే తాలూకా గ్రామోద్యోగులు మే 1వ తేదీ నుండి తమ కోర్కెల కోసం ప్రత్యక్ష చర్య ప్రారంభించారు.

ఇప్పటికైనా ప్రభుత్వంవారు, వీరి పరిస్థితి పరిశీలించి భద్రాచలం, సూరూరు తాలూకాలలోని గ్రామోద్యోగ వ్యవస్థ విషయంలో ప్రభుత్వ విధానాన్ని, వైఖరిని స్పష్టీకరిస్తూ సమస్యా పరిష్కారానికి ఒక గడువును గూడా నిర్ణయిస్తూ తగు ప్రకటన జేసి, చిక్కులను తొలగించడం అవసరం.

రాజకళామందిర్‌వారి హిందీచిత్రం 'సూసీ'లో నందనా.

పయోజన విద్యావ్యాపారం

యువకుల్లో కదలిక!

తూర్పుగోదావరిజిల్లా పిఠాపురం తాలూకా గొల్లప్రోలు యువకుల కార్యకలాపాలను గురించి యిలా తెలియవస్తోంది.

హరిజన పేటలో యువకులంతా సమావేశమై యువజన సంఘాన్ని స్థాపించుకున్నారు. యువకుల మధ్య విశ్వమత్యం, వ్యక్తిగత అభివృద్ధి, పరస్పర సహకారం పెంపొందింపుకొని పేటలోని ప్రజల్లో విజ్ఞానప్రబోధం కల్గించాలని నిశ్చయించారు. నిరక్షరాస్యతా నిర్మూలనకు రాత్రి పాఠశాల నెలకొల్పాలనుకున్నారు. పలువురు యువజనసంఘ నిర్మాణం గురించి కూడా హితవచనాలు వచ్చి కంకటపాలెమును మూడు రోజులు కలకల్లాడించారు. గ్రామాభివృ